

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 293 | సోమవారం 02- నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,



- పోలింగ్ అక్రమాలపై వైసీపీ అధినేత ఆరోపణలు..
- వార్డు ఎన్నికలు రద్దు చేసి మళ్లీ ఓటింగ్ నిర్వహించాలని డిమాండ్
- 80 పోలింగ్ కేంద్రాలు, 70 ఓట్లపై అభ్యంతరాలు..
- ఆర్వో, ఎస్ఈసీకి ఫిర్యాదు చేస్తామన్న మాజీ సీఎం
- సీసీ కెమెరాల ఏర్పాటు, ఓటర్లను వెనక్కి పంపించారన్న ఆరోపణలపై రాజకీయ దుమారం
- పోలింగ్ వేళ జగన్ ఠీపోలింగ్ డిమాండ్.. పులివెందులలో రాజకీయ దుమారం!
- పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే అక్రమాలంటూ వైసీపీ అధినేత ఆరోపణలు

2లో

పులివెందులలో ఠీపోలింగ్ నిర్వహించాలి!

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్న వేళ వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పోలింగ్ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. పలు పోలింగ్ కేంద్రాల్లో తమ పార్టీ ఏజెంట్లను అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వస్తున్న వారిని పోలీసులు వెనక్కి పంపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సంబంధిత వార్డుల్లో ఎన్నికలను రద్దు చేసి తిరిగి పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

80 కేంద్రాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు

పులివెందులలో మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అక్కడ ఎన్నికల నిర్వహణలో అవక చోటుచేసుకున్నాయని జగన్ ఆరోపించారు. సుమారు 70 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా వెనక్కి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పోలింగ్ ఏజెంట్ల విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్వేచ్ఛాయుత ఎన్నికలు ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

ఠీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్

ఎన్నికల నిర్వహణపై అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని జగన్ తెలిపారు. సంబంధిత వార్డుల్లో పోలింగ్‌ను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి (ఆర్వో), ఎన్నికల అధికారులను కోరనున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఎన్నికల అక్రమాల అంశంపై మాట్లాడినట్లు వెల్లడించారు.

పులివెందులలో వాహనాలకు నిప్పు

3 కార్లు, 10 బైక్‌లు దగ్ధం..!



ట్రాక్టర్‌కూ నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

మంటల్లో పూర్తిగా దగ్ధమైన వాహనాలు

ఎన్నికల పోలింగ్‌కు ముందు ఘటనతో కలకలం

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2లో

వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్‌కు ముందు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గుర్తుతెలియని దుండగులు పలు వాహనాలకు నిప్పంటించారు. ఈ ఘటనలో మూడు కార్లు, పది బైక్‌లు, ఒక ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.

పెట్రోల్ పోసి నిప్పు పట్టణంలోని శిల్పారామం సమీపంలో ఉల్లిమల మధుసూదన్‌రెడ్డికి చెందిన తోట వద్ద శనివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.

రాష్ట్రమంతా ప్రశాంతం.. కడపలో వైసీపీ హింసకు ముందే ప్లాన్ చేసింది



కడపలో హింసకు వైసీపీ ముందుగానే సిద్ధమైందని మంత్రి లోకేశ్ ఆరోపణ

రాష్ట్రమంతటా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని వెల్లడి

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

కడప సహా కొన్నిచోట్ల స్వల్ప ఘటనలు జరిగినట్లు వెల్లడి

2లో






‘ఇండియా‘ కూటమి, బీజేపీ పోటాపోటీ ర్యాలీలు..

- ఎన్నికల సంఘంపై ఆరోపణలతో ఢిల్లీలో ‘ఇండియా‘ కూటమి భారీ ర్యాలీ
- 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లను గుర్తుచేస్తూ బీజేపీ నిరసన
- సీఈసీ రాజీనామా చేయాలని రాహుల్, ఖర్గే, మమత సహా విపక్ష నేతల డిమాండ్
- ర్యాలీల నేపథ్యంలో ఢిల్లీలో 10,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- పండుగ సీజన్‌లో వ్యాపారం దెబ్బతింటుందని వ్యాపారులు ఆందోళన

2లో

ఏపీకి మరో తుపాను ముప్పు..



బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం

రేపటికి తీవ్ర తుపానుగా మారుతుందంటున్న వాతావరణ నివేదికలు

బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం - అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష - ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు

2లో

ఆంధ్రప్రదేశ్‌నుమరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది.

భూగర్భంలో దాక్కున్నా బయటకు లాగుతాం..

జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ఖర్గే డిమాండ్

ఢిల్లీలో ఇండియా కూటమి 'ఢిల్లీ చలో' ర్యాలీ

మోదీ, అమిత్ షాపై ఖర్గే ఆరోపణలు 2లో

ఓట్ల చోరీతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయని విమర్శ

ఈడీ, సీబీఐలకు భయపడబోమని స్పష్టీకరణ



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన భూగర్భంలో దాక్కున్నా బయటకు తీసుకొస్తామని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించిన 'ఢిల్లీ చలో' ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సభ చరిత్రాత్మకమని అభివర్ణించిన ఖర్గే.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఆరోపణలు గుప్పించారు. యువత, మహిళలు, మైనారిటీల ఓటు హక్కులను హరించేందుకు వారు

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్.. వైసీపీ ఫేక్ ప్రచారం

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్ అంటూ వైసీపీపై బీటెక్ రవి ఫైర్

హెలికాప్టర్ ల్యాండింగ్‌పై జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

పులివెందులలో వైసీపీ యథేచ్ఛగా రిగ్గింగ్ చేస్తోందని విమర్శ 2లో

ప్రమీలమ్మపై దాడి జరిగిందనడం అవాస్తవమన్న బీటెక్ రవి

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని వ్యాఖ్య



"ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్ ఇచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారు" అంటూ పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి వైఎస్ జగన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటు వేయడానికి పులివెందుల వచ్చిన జగన్, తన అనుచరులతో దౌర్జన్యాలు చేయించి, తిరిగి టీడీపీపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు

నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు

ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు

నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం

హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు.



పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు.బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్

‘ఇండియా‘ కూటమి, బీజేపీ పోటాపోటీ ర్యాలీలు..

దేశ రాజధాని ఢిల్లీ నేడు రెండు ప్రధాన రాజకీయ శిబిరాల పోటాపోటీ ర్యాలీలతో హోరెత్తింది. ఓటర్ల జాబితాలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ‘ఇండియా‘ కూటమి ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకోగా, 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల ఘటనను గుర్తుచేస్తూ బీజేపీ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించింది. ఈ రెండు కార్యక్రమాలతో ఢిల్లీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

సీఈసీ రాజీనామాకు ‘ఇండియా‘ కూటమి డిమాండ్
ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ‘ఇండియా‘ కూటమి ‘చలో ఢిల్లీ, ఓటు బచావో, దేశ్ బచావో‘ నినాదంతో భారీ ర్యాలీని తలపెట్టింది. సెంట్రల్ ఢిల్లీలోని మింటో రోడ్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు ఈ నిరసన యాత్ర కొనసాగనుంది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్, రేవంత్ రెడ్డి వంటి ప్రముఖ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఓటర్ల జాబితా నుంచి 13.2 కోట్ల మంది పేర్లను కుట్రపూరితంగా తొలగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండా ఫారం 6ను మార్చారని, ఈసీఐనెట్ ద్వారా ఓటర్ల జాబితాను తమ నియంత్రణలోకి తీసుకున్నారని ‘ఇండియా‘ కూటమి ఆరోపిస్తోంది. ఈ మేరకు శనివారం ఖర్గే ప్రవేశపెట్టిన తీర్మానంలో సీఈసీపై ఆరు ప్రధాన ఆరోపణలు చేశారు. అయితే, విపక్షాల ఆరోపణలను బీజేపీ ‘ఒక నాటకం‘గా కొట్టిపారేసింది. 1984 అల్లర్లను గుర్తుచేస్తూ బీజేపీ నిరసన మరోవైపు, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం రోజునే కాంగ్రెస్ ర్యాలీ నిర్వహించడాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. ఆనాటి అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా పశ్చిమ ఢిల్లీలో బీజేపీ ప్రత్యేక మార్చ్ నిర్వహిస్తోంది. హరి నగర్ బస్ డిపో నుంచి తిలక్ నగర్ మెట్రో స్టేషన్ వరకు ఈ ర్యాలీ జరగనుంది. కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మంజిందర్ సింగ్ సిర్సా, బన్సూరి స్వరాజ్ వంటి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అల్లర్ల బాధితులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఈ నిరసనలో పాలుపంచుకుంటున్నారు.

భారీ భద్రత.. వ్యాపారుల ఆందోళన పోటాపోటీ ర్యాలీల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ పోలీస్, సీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కు చెందిన సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు.

ఒక్క రామ్‌లీలా మైదానం చుట్టూనే 4,000 మందిని నియమించారు. 250కి పైగా సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి రోహిత్ రాజ్‌బీర్ తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ ర్యాలీల వల్ల దీపావళి పండుగ సమయంలో వ్యాపారాలు దెబ్బతింటాయని చాందినీ చౌక్, సదర్ బజార్ వంటి ప్రాంతాల వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రూ.2,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, వ్యాపారుల ఆందోళనలను రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. “నిరసనకారులు ఢిల్లీలో కొంచెం షాపింగ్ కూడా చేయాలి. దానివల్ల వ్యాపారులకు మేలు జరుగుతుంది. బీజేపీ భయపడి వుకార్లు సృష్టిస్తోంది“ అని ఆయన అన్నారు.

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్.. వైసీపీ ఫేక్ ప్రచారం

యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వైసీపీకి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హతే లేదని ఒక వీడియో సందేశం ద్వారా ధ్వజమెత్తారు.

హెలికాప్టర్ ల్యాండింగ్‌పై అసత్య ప్రచారం హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదంపై బీటెక్ రవి స్పందిస్తూ, “పోలీసులకు తప్పుడు హెలికాప్టర్ షెడ్యూల్ ఇచ్చింది జగన్ రెడ్డి. నిర్దిష్ట సమయం కంటే ముందే వచ్చినా పోలీసులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. అయినా, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వలేదని, ఇంధనం అయిపోవడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని సాక్షి మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. అసలు పులివెందులలో హెలికాప్టర్‌కు ఇంధనం నింపే సదుపాయం ఉందా? ఈ ఒక్క అబద్ధంతోనే వారి ఫేక్ ప్రచారం బయటపడింది“ అని దుయ్యబట్టారు.

పులివెందులలో వైసీపీ యథేచ్ఛగా రిగ్గింగ్
పులివెందులలో వైసీపీ అక్రమాలకు పాల్పడుతోందని బీటెక్ రవి తీవ్ర ఆరోపణలు చేశారు. “మొత్తం 80 పోలింగ్ బూత్‌లలో 70 బూత్‌లలో వైసీపీ ఏజెంట్లు లేరంటూ జగన్ మరో ఫేక్ ప్రచారానికి తెరతీశారు. కానీ వాస్తవానికి, జూనియర్ గర్ల్స్ కాలేజీలోని 9 బూత్‌ల వద్ద జగన్ బాబాయి మన్నవరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు బయటి వ్యక్తులను తీసుకొచ్చి టీడీపీ ఏజెంట్లపై రాళ్ల దాడి చేసి రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారు. సత్రంపల్లి, ఉర్దూ పాఠశాల, వెంకటాపురం, యలమారిపల్లి, భాగ్యరాపురం సహా జగన్ ఇంటి పక్కనున్న బూత్‌లలోనూ ఇదే పరిస్థితి ఉంది. వైసీపీ వారే అక్రమాలు చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేయడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం“ అని విమర్శించారు.

ప్రమీలమ్మపై దాడి డ్రామా వైఎస్ ప్రమీలమ్మపై దాడి జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని బీటెక్ రవి ఖండించారు. “కొన్ని కాగితాలు చూపిస్తూ, వారంతా ఏజెంట్లని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. వైఎస్ ప్రమీలమ్మపై దాడి జరిగిందంటూ మరో ఫేక్ ప్రచారాన్ని సృష్టిస్తున్నారు. జగన్ పక్కనే ఉన్న ఆమెకు ఎలాంటి గాయాలు కనిపించలేదు. ఏమీ జరగకపోయినా జరిగినట్లు చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. 40 ఏళ్లుగా రిగ్గింగ్‌లు, దొంగ ఓట్లతో గెలుస్తూ వచ్చిన జగన్‌కు, ఇప్పుడు ప్రజలు ఎదురుతిరగడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదు. అందుకే తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు వేస్తున్నారు“ అని అన్నారు.

ప్రజాస్వామ్యంపై మాట్లాడే అర్హత లేదు ఈ సందర్భంగా బీటెక్ రవి అధికార యంత్రాంగంపై కూడా విమర్శలు గుప్పించారు. “నన్ను అధికార పార్టీలో ఉన్నప్పటికీ హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు జగన్ రెడ్డి, అవినాష్ రెడ్డిలు రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు మమ్మల్ని నిర్బంధిస్తూ, మరోవైపు వైసీపీ నేతలకు స్వేచ్ఛ కల్పిస్తుంటే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? నీకు అనుమతి ఇచ్చింది ఓటు వేయడానికే కానీ, నిబంధనలకు విరుద్ధంగా రోడ్ షోలు నిర్వహించడానికి కాదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాలకు తగిన బుద్ధి చెబుతారు“ అని స్పష్టం చేశారు.

నిస్వార్థంగా కోరుకున్న.

కోరికలు తీరుస్తాడు





భగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలు.. కోటానుకోట్ల పేర్లు. ఏ విధంగా స్మరించినా భక్తులకు కనిపించి, వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే ఆ కోరికలు నిస్వార్థమైనవిగా, సహేతుకమైనవిగా ఉండాలని ప్రవచించారు.ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. భగవంతుడిని నిస్వార్థంగా స్మరిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని, మానవసేవే మాధవసేవగా భావించి అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.

ధన్వాడకు స్వామివారి రాక.. భక్తుల ఆనందం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ విచ్చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న స్వామీజీకి మంత్రి శ్రీధర్‌బాబు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి, తోడ్కొని వచ్చారు. అనంతరం మంత్రి నివాసానికి చేరుకున్న స్వామీజీ, ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన మహాపూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు.

భగవంతుడికి జయం అక్కర్లేదు..
భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారు
భగవంతుడు ఎక్కడో లేడని, మన హృదయాల్లోనే కొలువై ఉంటాడని స్వామీజీ పేర్కొన్నారు. మనం భగవంతుడిని పూలతో పూజించి, నైవేద్యం సమర్పిస్తామని, భక్తితో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మరూపంలో ఆరగిస్తారని వివరించారు. భగవంతుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని అందిస్తారని అన్నారు. భగవంతుడిని కుటుంబ సభ్యుడిగా భావించి, మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు. కోరికలు కోరడంలోనూ నిస్వార్థం, సహేతుకత ఉండాలని హితవు పలికారు. మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా భగవంతునిపై విశ్వాసాన్ని కోల్పోకూడదని, ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు.

బ్రిటిష్ కాలం నాటి తిరుపతి కథను వివరించిన స్వామీజీ

భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుపతిలో జరిగిన ఒక కథను స్వామీజీ భక్తులకు వివరించారు. అప్పట్లో తిరుమల శ్రీవారికి నైవేద్యం సమర్పించే అర్చకులు, దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని వారే తింటున్నారని ఒక కలెక్టర్ అనుమానించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించాలనే సంకల్పంతో ప్రధాన అర్చకుడు, ఇతర అర్చకులతో కలిసి కలెక్టర్ సమక్షంలోనే నైవేద్యాన్ని సమర్పించారని చెప్పారు. తెర లేకుండా పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాన్ని కలెక్టర్ ముందు ఉంచగా, ముందుగా సమర్పించిన ఆహారానికి, తర్వాత తీసుకొచ్చిన నైవేద్యానికి తేడా కనిపించిందని వివరించారు. ఈ ఘటనతో భగవంతుడి మహిమను గుర్తించిన కలెక్టర్ అర్చకులను అభినందించారని స్వామీజీ పేర్కొన్నారు. భగవంతుడి లీలలు అపారమని, ఆయన సర్వాంతర్యామి అని ఈ కథనం ద్వారా వివరించారు.

స్వామివారి రాకతో మంథని గడ్డ పులకించింది

ధన్వాడలో కార్యక్రమం అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు దర్శనమిచ్చి, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.

మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం..
– రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది..
– రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

స్వామి వారు మంథని, ధన్వాడ ప్రాంతంలో అడుగుపెట్టడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా మాట్లాడారు. “స్వామివారి దర్శన భాగ్యం లభించాలంటే ఎన్నో ఏళ్ల నిరీక్షించాల్సి వస్తుంది. ఒక్క క్షణం, రెండు క్షణాలు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం లభించడం కూడా గొప్ప అదృష్టం. గత రెండుమూడేళ్లుగా మా అమ్మగారు జయశ్రీ, నా సతీమణి, కుటుంబ సభ్యులు స్వామివారు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నాం. ఇన్ని రోజుల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది” అని పేర్కొన్నారు. ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని స్థాపించుకున్న తర్వాత స్వామివారు అక్కడికి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషమని మంత్రి అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు శుభాశీస్సులు ఆశీర్వచనాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రముఖులు జిల్లా ఎస్పీ కలెక్టర్ ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు.స్వామివారి పాదాలకు నమస్కరించి, మంథని ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల కష్టాలు తొలగి.. సుఖసంతోషాలతో వర్ధిల్లాలి స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా మంథని, ధన్వాడ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగిపోయి, అందరూ బాగుండాలని, ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు.

ఎల్లప్పుడు మంథని ప్రాంతం పై స్వామివారి ఆశీస్సులు ఆశీర్వాదం ఉంటాయని మంత్రి తెలిపారు. స్వామి వారికి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్, స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులుతదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో రీపోలింగ్ నిర్వహించాలి

సీసీ కెమెరాల ఫుటేజీ బయటపెట్టాలి పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలోనూ జగన్ ప్రశ్నలు లేవనెత్తారు. కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కెమెరాలు ఏర్పాటు చేసిన చోట్ల నమోదైన దృశ్యాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పులివెందులపై ప్రత్యేక దృష్టి ఎందుకు? పులివెందుల వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం కావడంతో ఈ మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మొత్తం 40 వార్డులున్న ఈ మున్సిపాలిటీలో 20 వార్డులను టీడీపీ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా దక్కించుకున్నారు. మిగిలిన 20 వార్డుల్లోనే పోలింగ్ జరుగుతోంది. దీంతో ఈ ఎన్నికల ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

ఎన్నికల నిర్వహణపై కొనసాగుతున్న వివాదం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దశ నుంచే పులివెందులలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని వైసీపీ ఆరోపించగా, ఎన్నికల నిర్వహణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టామని పోలీసు అధికారులు వెల్లడించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పట్టణాన్ని నాలుగు జోన్లుగా విభజించి భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు గతంలో ప్రకటించారు

పులివెందులలో వాహనాలకు నిప్పు

గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి అక్కడ ఉన్న వాహనాలకు నిప్పంటించినట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు కార్లు, పది ద్విచక్ర వాహనాలు, ఒక ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.

పోలీసుల దర్యాప్తు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనాలకు నిప్పంటించిన వారెవరు? ఈ ఘటనకు గల కారణాలేంటి? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏపీకి మరో తుపాను ముప్పు..

ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు.ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. భారీ వర్షాల కారణంగా బుడమేరు వద్ద నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రావచ్చని, అలాగే ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా వంటి జలాశయాలకు భారీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ‘అర్నబ్’ తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రమంతా ప్రశాంతం.. కడపలో వైసీపీ హింసకు ముందే ప్లాన్ చేసింది:

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, కడప జిల్లాలో హింసకు పాల్పడేందుకు వైసీపీ ముందుగానే సన్నద్ధమైనట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంత వాతావరణం ఉండగా, కడపలో మాత్రం ప్రతిపక్షం తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ మేరకు నారా లోకేశ్ ‘ఎక్స్‘ వేదికగా ఒక పోస్ట్ చేశారు. “రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పోలింగ్ శాంతియుతంగా సాగుతుంటే, కడపలో మాత్రం వైసీపీ హింసకు పూర్తి సన్నాహాలతో వచ్చినట్లుంది“ అని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాలకు లోనుకాకుండా, పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలోని 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కడపతో సహా కొన్ని ప్రాంతాల్లో జరిగిన కొన్ని స్వల్ప సంఘటనలు మినహా, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగుతోందని వారు పేర్కొన్నారు.

భూగర్భంలో దాక్కున్నా బయటకు లాగుతాం.

ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రధాని, హోంమంత్రి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసులకు తాము భయపడబోమని చెప్పారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను అణచివేయలేరని అన్నారు. మహారాష్ట్ర, బిహార్, ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఓట్ల చోరీతోనే అధికారంలోకి వచ్చాయని ఖర్గే ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మోదీని అధికారంలో నుంచి తొలగించాలని పిలుపునిచ్చారు. ‘మోదీని తొలగించండి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి’ అని నినదించారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా ఈ ర్యాలీపై స్పందించారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన ఆందోళన కాదని, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడేందుకేనని చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించడం ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. ఎన్నికల జాబితా పూర్తిగా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..

టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

బండి ఆత్మకూరు మండలంలో జడ్పీటిసి అభ్యర్థుల పోటీ రసవత్తరం

నువ్వా! నేనా! అన్న రీతిలో ప్రచారం





బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1: బండి ఆత్మకూరు మండలంలో జడ్పీటీసీ అభ్యర్థుల పోటీ రసవత్తరంగా మారింది. ఇరువురు అభ్యర్థులు నువ్వా! నేనా! అన్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. రాజకీయాలలో 30 సంవత్సరాల పాటు ఇరువురు అభ్యర్థులకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఓటర్లను కూడగట్టుకునేందుకు తమ రాజకీయ శక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి తులసి రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో బండి ఆత్మకూరు మండల జడ్పిటిసి సభ్యుడుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అభ్యర్థిగా తాతి రెడ్డి మండలానికి కొత్తవారే అయినప్పటికీ, న్యాయవాదిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో అన్ని వర్గాల ప్రజల నుండి వ్యక్తిగత సంబంధాలు ప్రజాభిమానం పెంచుకున్నారు. ఈ కారణంగానే మండల ప్రజలు తనను ఆదరిస్తారన్న గట్టి నమ్మకంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రాజకీయ కురుక్షేత్రంలోకి అడుగు పెట్టారు. ఇప్పటికే మండలంలోని గ్రామాలలో పర్యటించి, ప్రజల మద్దతు సంపాదించుకుంటున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తనను గెలిపిస్తారని తాతిరెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నారు. నాలుగు రోజుల క్రితం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సంత జూటూరు గ్రామంలో పార్టీ అభ్యర్థులతో బహిరంగ సభను నిర్వహించారు. రాజకీయ అండదండలతో రాష్ట్రస్థాయిలో పదవులు నిర్వహిస్తున్న తులసి రెడ్డి, భవిష్యత్తులో జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవిని దక్కించుకునే అవకాశం లభించబోతుందని బహిరంగ సభలో చెప్పారు. ఎందుకు ప్రజలంతా తులసి రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేస్తున్న సభ్యులందరికీ ఒకే వేదిక పైకి రప్పించి ప్రజలకు పరిచయం చేశారు. ఎమ్మెల్యే ఆశీస్సులు మెండుగా లభించడంతో తులసి రెడ్డి మండలంలోని గ్రామాలలో ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న జనసేన బిజెపి నాయకుల సహకారంతో ముందుకు తండ్రి తులసి రెడ్డి రాజకీయ ప్రయాణంలో తనయుడు మనీష్ రెడ్డి రాజకీయ అడుగులు వేస్తున్నారు.ఇక వైయస్సార్ పార్టీ తరపున పోటీ చేస్తున్న దేశ వెంకటరామిరెడ్డి కూడా గత 30 సంవత్సరాలుగా రాజకీయాలలో పనిచేస్తూ ఉన్నారు. ఊహించని రీతిలో రామిరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1995లో సంత జూటూరు లోని రైతు సేవ పరపతి సహకార సంఘానికి బండి ఆత్మకూరు కు చెందిన ఇటికేల సుబ్బారెడ్డి చైర్మన్గా నామినేషన్ వేస్తే, రామిరెడ్డి డమ్మి అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ల పరిశీలనలో చిన్న సుబ్బారెడ్డి పేరును తిరస్కరించడంతో, అనుకోని రీతిలో రామిరెడ్డి పోటీలో దిగాల్సి వచ్చింది. తర్వాత జరిగిన ఎన్నికలలో చైర్మన్గా విజయం సాధించారు. తర్వాత మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి రాజకీయ అనుభవం గడించారు. ప్రస్తుతం ఊహించని రీతిలో కూడా జడ్పిటిసి అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలోకి దూకాల్సి వచ్చింది. అభ్యర్థుల ఎంపికలు కొందరు నాయకుల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో జడ్పిటిసి అభ్యర్థిగా దేసును వైయస్సార్ పార్టీ ప్రకటించింది. మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆశీస్సులు అండదండలతోనే ప్రస్తుతం ఎన్నికలలో పోటీకి దిగారు. గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపేందుకు మూడు రోజుల క్రితం గ్రామాలలో సభలో నిర్వహించాలని వైయస్సార్ పార్టీ పోలీసులను అనుమతి కోరినప్పటికీ, శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని పోలీసులు వైఎస్ఆర్ పార్టీ సభలకు అనుమతి ఇవ్వలేదు. తిరిగి సోమవారం ఈర్నపాడు, సంత జుటూరు, బండి ఆత్మకూరు గ్రామాలలో సభలను నిర్వహించేందుకు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సన్నాహాలు చేసుకుంటున్నారు. పార్టీ సభల అనంతరం కార్యకర్తలలో మరింత ఉత్సాహం పెరిగే అవకాశం ఉంటుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.

ఎంపీటీసీల అభ్యర్థుల ప్రచారంలో అదే జోరు

మండలంలో 14 ఎంపీటీసీ అభ్యర్థుల ప్రచారం విషయంలో కూడా అదే జోరు కొనసాగుతూ ఉంది. గ్రామాలలో రెండు పార్టీల అభ్యర్థులు నువ్వా నేనా అనే రీతిలో హుషారుగా ప్రచారం నిర్వహించుకుంటున్నారు. మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలలో ఏడు స్థానాలను మహిళలకు కేటాయించారు. ప్రధానంగా మండల పరిషత్ అధ్యక్ష స్థానం బీసీ మహిళలకు కేటాయించడం జరిగింది. బీసీ ఎంపీటీసీ అభ్యర్థులుగా ప్రకటించిన స్థానాలలో రెండు పార్టీలకు చెందిన నాయకులు తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు రాజకీయ ఎత్తుగడలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామాలలో సామాన్య ప్రజలు పనులకు వెళుతూ ఉండటంతో, తమ ప్రచారాన్ని సాయంత్రం పూట నిర్వహించుకుంటున్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, ప్రజలను ఓట్లు వేయమని అభ్యర్థిస్తూ రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారాలలో మునిగి తేలుతున్నారు. మిమ్మల్నే నమ్ముకున్నాం! మమ్మల్ని గట్టెక్కించే భారం మీదే! నందు ఓటరు మహాశయులను ప్రాధేయపడుతున్నారు.

ఎర్రగుంట్లలో తులసి రెడ్డి ప్రచారం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 1: కూటమి ప్రభుత్వం పాలనలో అమలు చేసిన సంక్షేమమే ప్రచార అస్త్రాలుగా చేసుకొని మండలం నుండి తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతి రెడ్డి తులసిరెడ్డి ఆదివారం ఎర్రగుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మహిళలను వృద్ధులను అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి దిగానని, ప్రజలు తనను ఆశీర్వదించి విజయం చేకూర్చేలా అందరూ తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఎర్రగుంట్ల గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దే రెడ్డి నాగలక్ష్మమ్మకు, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి దేరెడ్డి నాగ లక్ష్మమ్మ, రఘు స్వామి రెడ్డి, వై జగన్మోహన్ రెడ్డి దూదేకుల సిద్దయ్య, బాల అంకిరెడ్డి నాగిరెడ్డి శేగిరెడ్డి వెంకటరమణారెడ్డి దేరెడ్డి గోవిందరెడ్డి ,జనసేన నాయకుడు వేణుగోపాలాచారి, అల్లా వలి మల్లు నాగిరెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదోనిలో ఉద్రిక్తత.. టీడీపీజనసేన నేతల మధ్య తీవ్ర వాగ్వాదం!

రంగంలోకి దిగిన పోలీసులు.. శంకర్‌నగర్‌లో బందోబస్తు.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని పట్టణంలోని శంకర్‌నగర్‌లో ఆదివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నేతల మధ్య ప్రారంభమైన మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఇరువర్గాల నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ ప్రాంతంలో కొంతసేపు కలకలం రేగింది. స్థానికంగా ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇరువర్గాలను అక్కడి నుంచి చెదరగొట్టి, వారికి సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు శంకర్‌నగర్‌లో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘటన నేపథ్యంలో స్థానికంగా ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

ఆరోగ్యకర జీవనశైలి పర్యావరణ పరిరక్షణపై రుద్రవరం అటవీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 01 (నంది పత్రిక): నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో ఆదివారం బ్రిక్స్ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి, యోగ అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఫారెస్ట్ రేంజ్ అధికారి మూర్తుజావాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేంజ్ పరిధిలోని అటవీ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు. ముందుగా కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం యోగ వ్యాయామాలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా రేంజ్ అధికారి మూర్తుజావాలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా యోగ ధ్యానం శ్వాస సంబంధిత వ్యాయామాలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెరుగుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వివరించారు. ఆరోగ్యకరమైన దైనందిన అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.అదేవిధంగా బ్రిక్స్ ప్రాముఖ్యత అంతర్జాతీయ సహకారం సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యతను గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు.పర్యావరణాన్ని పరిరక్షించడం కాలుష్యాన్ని తగ్గించడం వనరులను వృధా చేయకుండా వినియోగించుకోవడం అడవులు, వన్యప్రాణులను రక్షించుకోవడం వంటి అంశాలపై సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్, సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ, జేమ్స్ పాల్, మాబు ఖాన్ , శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్లు సురేంద్ర గౌడ్, నాగ హుస్సేనయ్య, మదన గోపాల్, నరసింహారెడ్డి, నాగేష్, సుభాష్ ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బడి - గుడి కార్యక్రమం.

రుద్రవరం ప్రతినిధి నవంబర్ 01 (నంది పత్రిక): రుద్రవరం మండలం కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో బడి .గుడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుప్రసిద్ధ ప్రవచనకర్త వద్దిపర్తి పద్మాకర్ ఆధ్వర్యంలో వెలసిన ప్రణవపీఠాన్ ప్రణవ పీఠము ద్వారా గుడి పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగినది. గ్రామాలు పట్టణాలు ఆధ్యాత్మికంగా సంస్కృతి సాంప్రదాయాలు వెల్లివిడిసి ప్రశాంతత నైతికథ ధార్మికతలకు నిలయాలుగా మారుతాయని వద్దిపర్తి వారి ఆశయం. ఈ కార్యక్రమం ప్రొద్దుటూరు శాఖ నిర్వాహకులు సాలూరు మాధవి సారథ్యంలో శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మరియు కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా ముగిసినది ఈ కార్యక్రమంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆలయ పూజారి గోపి శర్మ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాసరెడ్డి మస్తాన్ రెడ్డి. పాల్గొన్నారు.



మహనీయుల త్యాగ పోరాట ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ :- మేరువ చిన్న నరసింహా రెడ్డి



శిరివెళ్ల (నంది పత్రిక):- తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు ఆత్మగౌరవం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం అని తెలుగుదేశం పార్టీ మండల నేత, మాజీ సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి తెలియజేశారు.మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేరువ చిన్న నరసింహారెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారి ఆత్మత్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.మన భాష మన గౌరవం మన సంస్కృతి మన వారసత్వం మన ఐక్యత ప్రత్యేక రాష్ట్రం తోనే సాధ్యమని పోరాడి సాధించిన మహనీయుడుగా అభివర్ణించారు. తెలుగు నేల సస్యశ్యామలంగా వర్ధిల్లాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని తెలుగు ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని నవంబర్ 1,1953న ఆంధ్ర ప్రదేశ్ తెలుగు మాట్లాడే 11 జిల్లాలు కలిసి ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినట్లు పేర్కొన్నారు.ఈ11 జిల్లాలు గతంలో మద్రాస్ రాష్ట్రంలో ఉండేవన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు గారు పనిచేశారని 1956 నవంబర్ 1న ఇదే రోజున నిజాం పాలనలో ఉన్న తెలంగాణా ప్రాంతాన్ని సైతం ఆంధ్ర ప్రదేశ్ లో విలీనం చేసినట్లు వివరించారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 01 (నంది పత్రిక): మండలంలోని చందలూరు గ్రామంలో ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామ సమీపంలో పవన్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి పొలంలో ట్రాక్టర్ తో సేద్యం పనులు చేసి ట్రాక్టర్ ను ఆపి విశ్రాంతి తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ టైర్లు కాలిపై వెళ్లడంతో కాలికి గాయాలు అయ్యాయన్నారు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం రుద్రవరం 108 వాహనంలో ఈఎంటి ఎం శ్రీనివాసులు, పైలట్ నాగరాజు ప్రథమ చికిత్స చేస్తూ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రభాత్ కళాశాలలో జీవన విధానం పై అవగాహన

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ప్రభాత్ ఫార్మసీ కళాశాలలో యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు పర్యావరణ పరిరక్షణపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఖా మరియు అటవీ శాఖ రేంజ్ సిబ్బంది పాల్గొని యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా యోగా, ప్రాణాయామం, ధ్యానం మరియు నిత్య జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత మరియు సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.అలాగే బి ఆర్ ఐ సి ఎస్ ప్రాముఖ్యత, సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వనరుల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు మరియు అటవీ శాఖ సిబ్బందితో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, అడవులు మరియు వన్యప్రాణులను సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించడం, కాలుష్య నివారణకు కృషి చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు అటవీ శాఖ సిబ్బంది చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



దివ్యాంగులు సదరం క్యాంపు సద్వినియోగం చేసుకోండి.



బేతంచెర్లనవంబర్01(నంది పత్రిక). నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం మరియు గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన దివ్యాంగులు సదరం క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని బేతంచెర్ల స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటి, కార్యదర్శి బి. రాముడుతెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం సంఘం కార్యాలయం నందు వారు మాట్లాడుతూ దివ్యాంగులు వైద్య పరీక్షలు నిర్వహించి సదరం పత్రాలు జరిచేసేందుకు ప్రభుత్వం నవంబర్ 2 వ తేదీ నుండి క్యాపులు ను అందు బాటులో తీసుకు వచ్చింది. గ్రామ సచివాలయం గాని, మీ సేవ గాని ఎపి మీసేవలో గాని సదరం స్లాట్స్ బుకింగ్ చేసుకొని దివ్యాంగులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మనవి చేస్తున్నామమని అన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి.. ప్రజా సంక్షేమ పాలన మద్దత్తు ఇవ్వండి..

మర్రిపాడు వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణమ్మ.

ఏపిలగుంట, కృష్ణాపురం, బూదవాడ, సింగనపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం.





మర్రిపాడు నవంబర్ 1 నంది పత్రిక: మర్రిపాడు మండల పరిధిలోని ఏపీలగుంట, కృష్ణాపురం, బుధవాడ, సింగనపల్లి తదితర గ్రామాలలో మర్రిపాడు మండలం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి సిద్ధం రెడ్డి వెంకటరమణ వారి భర్త సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి మరియు వైసీపీ మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం విస్తృత స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ తమ యొక్క అమూల్యమైన ఓటును వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు వేసి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నానని. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి తనదైన శైలిలో మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి దోహదపడతానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎవరూ అడ్డుకోలేదు...!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

హెలికాప్టర్ అనుమతులపై ఎలాంటి గందరగోళం లేదు

సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

ఓటర్లు నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రిక జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను ఎక్కడా అడ్డుకోలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా లతో కలిసి కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతులు, పులివెందులలో పోలింగ్ ఏజెంట్లకు సంబంధించిన అంశాలపై వస్తున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చాం..

మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ పులివెందులకు చేరుకునే సమయంపై తొలుత మధ్యాహ్నం ఒంటి గంటగా సమాచారం అందిందని కలెక్టర్ తెలిపారు. దీనికి అనుగుణంగా ఈ నెల 27వ తేదీనే హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని, జెడ్ ప్లస్ భద్రత ఉన్నందున ఎస్పీ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు కూడా చేశారని వివరించారు.అయితే ఆదివారం ఉదయం ఆకస్మికంగా ఉదయం 10 గంటల సమయంలో హెలికాప్టర్ చేరుకుంటుందని సమాచారం వచ్చిందన్నారు. అదే సమయంలో పులివెందుల ప్రాంతంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితుల దృష్ట్యా ఎస్పీ సూచన మేరకు తొలుత మధ్యాహ్నం 3 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతించినట్లు తెలిపారు. అయితే అప్పటికే హెలికాప్టర్ గాలిలోకి ఎగిరినట్లు ఆపరేటర్ నుంచి సమాచారం రావడంతో, ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉదయం 9.45 గంటలకు ల్యాండింగ్‌కు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు.హెలికాప్టర్ గాలిలోకి ఎగిరిన తర్వాత తిరిగి వెళ్లాలని లేదా వేరే ప్రాంతానికి మళ్లించాలని ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఈ విషయంలో ఎలాంటి గందరగోళం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

పులివెందులలో 47 మంది పోలింగ్ ఏజెంట్ల నమోదు..

పులివెందులలో పోలింగ్ ఏజెంట్లను అనుమతించలేదన్న ప్రచారంలో వాస్తవం లేదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు ఉదయం 6 గంటలకల్లా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, అభ్యర్థులు ఇచ్చిన అనుమతి పత్రం, గుర్తింపు కార్డు, ఛాయాచిత్రాన్ని సమర్పించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు.అధికారులకు అందిన సమాచారం ప్రకారం పులివెందులలోని మొత్తం 80 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 47 మంది పోలింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటలలోపే నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య కొంతమంది ఏజెంట్లు వివిధ కారణాలతో పోలింగ్ కేంద్రాలను విడిచివెళ్లినట్లు సమాచారం ఉందన్నారు. మరికొందరు తమ విధుల్లో కొనసాగినట్లు తెలిపారు. ఏ ఒక్క పోలింగ్ ఏజెంట్‌ను గానీ, అభ్యర్థులు అనుమతించిన ప్రతినిధులను గానీ అధికారులు అడ్డుకోలేదని స్పష్టం చేశారు.

వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా..

పులివెందులలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోపలి పరిస్థితులను వెబ్‌కాస్టింగ్ ద్వారా, బయట పరిస్థితులను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ ఏజెంట్లను బలవంతంగా బయటకు పంపినట్లు గానీ, దౌర్జన్యానికి పాల్పడినట్లు గానీ ఎలాంటి ఘటనలు ఈ దృశ్యాల్లో నమోదు కాలేదన్నారు. ఈ విషయంపై సంబంధిత రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయచ్చు... జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 560 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. కొన్ని శాంతిభద్రతలకు సంబంధించిన ఘటనలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని 100 మీటర్ల వెలుపల చోటుచేసుకున్నప్పటికీ, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగలేదన్నారు.మధ్యాహ్నం 3 గంటల సమయానికి జిల్లాలో సుమారు 50 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో, ఇతర ప్రసార మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలను చూసి ఓటర్లు అయోమయానికి గురికావద్దని, ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

కాకనూరులో తాతి రెడ్డికి అపూర్వ స్వాగతం



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1: బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం కాకసూరు గ్రామం చేరుకున్న తాతి రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాకనూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త పరమేశ్వర్ రెడ్డి కొద్దిరోజుల క్రితమే శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని తమ గ్రామ పెద్దలతో కలసి పార్టీకి మద్దతు తెలుపుతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థి తులసి రెడ్డిని పారిశ్రామికవేత్త పరమేశ్వర్ రెడ్డిని కార్యకర్తలు పూలమాలలతో సత్కరించారు. గ్రామంలోని నాయకులంతా తనకు మద్దతు తెలపడం పట్ల తులసి రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు తమ ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దే రెడ్డి నాగ లక్ష్మమ్మకు, జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ నర్ల నాగేశ్వర్‌రెడ్డి, బూత్ కన్వీనర్లు ఉదయ్ కుమార్ రాజమోహన్ వీరం రెడ్డి రామిరెడ్డి సుబ్బయ్య యాదవ్ నల్ల ప్రతాపరెడ్డి జక్కం శివారెడ్డి , జనసేన నాయకుడు సురేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కలసపాడు చెన్నారెడ్డిపల్లెలో జనసేన ప్రచార జోరు.. గాజు గ్లాసు గుర్తుకు ఓటేయాలని శీలంశెట్టి లక్ష్మయ్య విజ్ఞప్తి



కలసపాడు నవంబర్ 01 (నంది పత్రిక):కడప జిల్లా కలసపాడు మండలం చెన్నారెడ్డిపల్లెలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతి గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆమెకు మద్దతుగా జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, శీలంశెట్టి లక్ష్మయ్య (కడప పార్లమెంట్ నిర్వహణ దళ సభ్యుడు, పోరుమామిళ్ల-1 ఎంపీటీసీ), కాజా రహమతుల్లా (ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్)ఈశ్వర్ రెడ్డి, గురుప్రసాద్, రవి, హేమంత్, కంటే పెద్దయ్య, శీలంశెట్టి లక్ష్మయ్య కళ్యాణ్, రమణయ్య, సుమంత్, బొల్లు వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులతో పాటు పలువురు జనసేన నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని శీలంశెట్టి లక్ష్మయ్య ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్..!





కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ సరళిని నిరంతరం పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితులపై పర్యవేక్షణ

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రిక: వైఎస్సార్ కడప జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను డీఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని, ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు. అధికారుల నుంచి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైందని తెలిపారు. మొత్తం 560 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని, వీటిలో 335 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు వివరించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత కల్పించామని పేర్కొన్నారు.

ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టెలను నిర్దేశించిన భద్రతా గదులకు తరలించి భద్రపరిచేందుకు చర్యలు తీసుకున్నామని, నవంబర్ 3వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపునకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులకు ప్రజాసంఘాల సన్మానం



కోయిలకుంట్ల నవంబర్ 1నందిపత్రిక ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన నాగేశ్వర రావు మరియు ఇస్మయాలాప్రసాద్ ను కోవెలకుంట్ల ప్రజాసంఘాల నాయకులు ఆదివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నుండి కోయిలకుంట్ల అభివృద్ధికి పరస్పర సహాయ సహకారాలు ఉండాలని విద్య వైద్యం లాంటి మంచి కార్యక్రమములకు ఆర్యవైశ్య సంఘం ఎల్లపుడు సంఘం అధ్యక్షులు ముందుండాలని ప్రజా సంఘాల నాయకులు వారిని కోరారు. కార్యక్రమం లో ఎం సుధాకర్ సి పిఎం పార్టీ జిల్లా నాయకులు కరీం బాషా పౌరహక్కుల రాష్ట్ర నాయకులు వడ్డే సుబ్బారాయుడు బీసీ సంఘం జిల్లా నాయకులు బందెల ఓబులేసు రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అప్పపోగు వెంకట సుబ్బయ్య కుందూపోరాట సమితి నాయకులు దండు రామసుబ్బయ్య ఎం ఎస్ పి ఎస్ మండల నాయకులు బాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ బనగానపల్లె ఇంచార్జి అరదేశీ రమేష్ ఎం ఆర్ పి ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అదిశేషులు ఎం ఎస్ పి ఎస్ నాయకులు యూత్ నాయకులు కిరణ్ ఫాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్

జిల్లా వ్యాప్తంగా 559 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్

మధ్యాహ్నం నాటికి పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 304 పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ

ఓటర్లందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి బ్యూరో చీఫ్, నవంబర్ 1 నంది పత్రిక: తిరుపతి జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఆదివారం ఉదయం ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం ఉదయం తిరుపతి మున్సిపల్ పరిధిలోని శ్రీ పద్మావతి గర్ల్స్ హైస్కూల్, 25 వ వార్డు, 1,2,3, పోలింగ్ కేంద్రాలలో, అక్కారం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60 వ వార్డు 1,2 పోలింగ్ కేంద్రాలను, తిమ్మినాయుడు పాళ్యం ఎంపీపీ స్కూల్, 1 వ వార్డు,1, 2 వ పోలింగ్ కేంద్రం, సత్యనారాయణపురం లోని జడ్పీ హైస్కూల్ 63 వ వార్డు, 1 నుండి 5 వరకు పోలింగ్ కేంద్రాలలో నందు లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. ఎం. వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ, ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మొత్తం 559 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతోందని తెలిపారు. ఉదయం 9 గంటల వరకు సుమారు 12 నుంచి 13 శాతం పోలింగ్ నమోదైందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇదే స్థాయిలో పోలింగ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. సమయం గడిచే కొద్దీ ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని, పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే తాను పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడటంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి కూడా అభిప్రాయాలు తెలుసుకున్నానని, అన్ని చోట్లా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని, ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఓటింగ్ జరిగితుందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 304 పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని, రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టరేట్ నుంచి నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మిగిలిన నాలుగు పురపాలక సంఘాల్లో 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, మరో 50 శాతం కేంద్రాల్లో వీడియోగ్రఫీ ద్వారా పోలింగ్ ప్రక్రియను రికార్డు చేస్తున్నామని వివరించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలు, కేంద్రాల లోపల జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ఎలాంటి భయం, ఒత్తిడికి లోనుకాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మీ ఓటు మీ హక్కు ప్రజాస్వామ్యానికి బలం అని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ ఈ పర్యటనలో తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బేతంచెర్ల నగర పంచాయితీ ఎన్నికల పోలింగ్ శాతం 78.54%.

బేతంచెర్ల నవంబర్ 01 (నంది పత్రిక). బేతంచెర్ల నగర పంచాయితీకి సంభందించి చైర్ పర్సన్ మరియు 28 వార్డులలోఇరు వర్గాల ఘర్షనలతో ఆదివారం పోలింగ్ జరిగింది. కూటమి నాయకులు బల ప్రదర్శన చేశారు. ఎలక్షన్ ఫైనల్ పోలింగ్ మొత్తము పోలైన ఓట్లు 24 వేల 5 వందల 70 ఓట్లు పోలయ్యాయి. బేతంచెర్ల నగర పంచాయితీ మొత్తం ఓట్ల సంఖ్య 31 వెయ్యి 2 వందల 85 ఓట్లు. పోలైన ఓట్ల శాతం 78.54 శాతం అని బేతంచెర్ల ఎన్నికల ఆఫీసర్ హరిప్రసాద్ తెలిపారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

కృష్ణాపురం గ్రామంలో టిడిపి ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ప్రచారం

అభ్యర్థుల ప్రచారం కి మద్దతు తెలిపిన సొసైటీ చైర్మన్ షాబుద్దీన్ టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి రవి నాయక్ రామ్ నర్సయ్య



నంది పత్రిక ఆత్మకూరు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం కృష్ణాపురం గ్రామంలో టిడిపి ఎంపిటిసి జెడ్పిటిసి అభ్యర్థుల ప్రచారంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి మరియు ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించండి గ్రామ అభివృద్ధి చేస్తామని హామీలకు తెలియజేసినారు ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల ప్రచారంలో భాగంగా మద్దతుగా టిడిపి సొసైటీ చైర్మన్ షాబుద్దీన్ టిడిపి మాజీ మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు రవి నాయక్ రామ్ నరసయ్య టిడిపి తెలుగు యువత కాన్స్టిట్యూషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ టిడిపి లీడర్ శివారెడ్డి నారాయణరెడ్డి లోకేష్ గౌడు రామన్న గౌడు ఉపేంద్ర గౌడు ఎస్.కె మరియు కార్యకర్తలు ప్రచారంలో ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించడం జరిగింది

కల్లూరు అర్బన్ 45వ వార్డు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

టిడిపి కార్యకర్తలు కళ్యాణ్, చిన్న పై వైసీపీ నాయకుల దాడి టిడిపి కార్యకర్తలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే గౌరు చరిత, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి



కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా కల్లూరు అర్బన్ 45వ వార్డు కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఒక్కసారిగా టిడిపి కార్యకర్తలైన కళ్యాణ్, చిన్నాలపై దాడి చేశారు. వారిద్దరిని చేతులతో కొట్టుకుంటూ పరుగులు తీయించారు. విషయం పెంచుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు వారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి యువ నాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి అక్కడే ఉన్నారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో ఉద్రిక్తత సద్దుమనిగింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్నారు దాడిలో దెబ్బలు తిన్న కార్యకర్తలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్న సమయంలో గొడ్డలి పార్టీ నాయకులకు అల్లర్లు సృష్టించడం అలవాటైపోయింది అన్నారు. ఇలాంటి తాటాకు చప్పుడులకు టిడిపి నాయకులు కార్యకర్తలు బెదరని చెప్పారు. ఓటమి చెందుతాము అనే విషయాన్ని జీర్ణించుకోలేక అల్లర్లకు పాల్పడటం గొడ్డలి పార్టీ నాయకులకు అలవాటైందన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు.

పెద్ద దేవలాపురంలో బిజెపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరమణ నాయక్ కు మద్దతుగా బిజెపి ఎన్నికల ప్రచారం ప్రారంభించింది. జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి ఆదివారం రాత్రి పెద్దదేవలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమిలో భాగంగా గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి స్థానాన్ని భారతీయ జనతా పార్టీ వెంకటరమణ నాయక్ కు కేటాయించింది. ఈ మేరకు కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బారెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కూటమిలో ఉన్న నాయకులు అందరూ రమణ నాయక్ విజయానికి కృషి చేయాలని సుబ్బారెడ్డి ఇంటింటా తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మహబూబ్ బాషా, నాయక్, సాయి దత్ తో పాటు జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా ప్రతినిధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత...!

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాత్రికేయుడిపై దాడి ఘటనలో కేసు నమోదు.. సీసీ కెమెరాలు, డ్రోన్ దృశ్యాలతో నిందితుల గుర్తింపు ఎన్నికల విధులకు ఆటంకం కలగకుండా మాజీ సీఎం హెలికాప్టర్ ల్యాండింగ్‌కు భద్రతా ఏర్పాట్లు

కడప బ్యూరో చీఫ్, నవంబర్ 1 నంది పత్రిక: జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టామని, మీడియా ప్రతినిధుల భద్రతకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో.. జేసీ డా. నిధి మీనాతో కలిసి

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడారు.

ఈ సందర్భంగా పులివెందులలో పాత్రికేయుడిపై జరిగిన దాడి ఘటనపై వెంటనే కేసు నమోదు చేశామని, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హెలికాప్టర్ ల్యాండింగ్‌కు పటిష్ట భద్రత...

మాజీ ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంపై తొలుత అందిన సమాచారం ప్రకారం మధ్యాహ్నం 12.50 గంటలకు ఏర్పాట్లు చేశామని ఎస్పీ తెలిపారు. అయితే ఆదివారం ఉదయం ల్యాండింగ్ సమయాన్ని ఉదయం 9.45 గంటలకు మార్చినట్లు సమాచారం అందిందన్నారు. మాజీ ముఖ్యమంత్రికి జెడ్ ప్లస్ భద్రత ఉన్నందున ఎల్లో బుక్ నిబంధనల ప్రకారం పైలట్, ఎస్కార్ట్, రోప్ పార్టీలతో సహా అవసరమైన భద్రతా ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేశామని వివరించారు.మరోవైపు పులివెందులలో ఉదయం 7 గంటల నుంచే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కావడంతో పోలీసులు తెల్లవారుజామున 4 గంటల నుంచే విధుల్లో ఉన్నారని తెలిపారు. పరిమిత సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల విధులకు ఆటంకం కలగకుండా భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేసి, హెలికాప్టర్ సురక్షితంగా దిగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు...

పులివెందులలో ఓ జర్నలిస్టు కెమెరాను ధ్వంసం చేసిన ఘటనపై వెంటనే స్పందించి కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. బాధిత పాత్రికేయుడికి వ్యక్తిగత భద్రత కల్పించామని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్ దృశ్యాలను పరిశీలించి ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు



తీసుకుంటామని తెలిపారు.

ప్రశాంతంగా పోలింగ్.. అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దు...

పులివెందులతో పాటు జిల్లాలోని ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. కొన్ని చిన్నపాటి ఘటనలు మినహా పెద్దగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తలేదని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అవాస్తవ సమాచారాన్ని ప్రజలు నమ్మవద్దని, ఎన్నికలపై ఎలాంటి అపోహలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం

మంతెన సేవలు మరువలేనివి.. ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు శీనయ్య



బనగానపల్లె నవంబర్ 1నందిపత్రిక బనగానపల్లె పట్టణం లో అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి రూ.27 వేలు జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య ఆదివారం పంపిణీ చేశారు.బనగానపల్లె కు చెందిన షేక్ సబీరా కు రూ.10000 మరియు వడ్డే రమణమ్మకు రూ.10000 కోడి పుల్లన్న కు రూ.7000 వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టంగుటూరి సీనయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వంగల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది టంగుటూరి సీనయ్య వందల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా వసుధ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగేశ్వర్ రెడ్డి డాన్స్ మాస్టర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు

టిడిపి తోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

- టిడిపి అభ్యర్థులను గెలిపించండి
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య





కొత్తపల్లి – నంది పత్రిక : టిడిపి ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు మండలంలోని ఎర్రమటం శివపురం గోకవరం గ్రామాలలో టిడిపి జెడ్పిటిసి గూడెం రాజకుమారి, ఎంపీపీ అభ్యర్థి చంద్రమౌళీశ్వర్ రెడ్డి మరియు ఎంపీటీసీ అభ్యర్థుల తో కలిసి రోడ్ షో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గుర్తించి ఓటు వేయాలని అన్నారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు అని అన్నారు గ్రామీణ అభివృద్ధి దిశగా కొత్తపల్లి మండలానికి 10 కోట్ల రూపాయలను సిసి రోడ్ల నిర్మాణానికి విడుదల చేశామన్నారు రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా 20 వేల రూపాయలను అందించమన్నారు ఎర్రమట ముసలమడుగు గ్రామాలలో ఉన్నటువంటి సబ్ స్టేషన్ సమస్యను కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు అలాగే సెల్ ఫోన్ నెట్వర్క్ ద్వారా ఇబ్బంది పడుతున్న గ్రామాలకు తప్పకుండా సెల్ టవర్ నిర్మించడానికి తన వంతు కృషి తప్పక చేస్తామన్నారు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమన్నారు. ఎన్నికల బరిలో ఉన్న ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో అనేది మరోసారి చేసి చూపిస్తామని తెలిపారు.ఎన్నికల బరిలో ఉన్న కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చేయాలన్నారు. మండలంలో జడ్పిటిసి ఎంపిటిసి విజయ బాట ఎగర వేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో తాము ఎమ్మెల్యేగా అధికారం చేపట్టినప్పటి నుంచి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సహాయ సహకారాలతో సంక్షేమం అభివృద్ధిని మల

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాతే గ్రామాలు అభివృద్ధి చెందాయి.. ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు సిటీ నందిపత్రిక గ్రామాల సమగ్ర అభివృద్ధి మరియు ప్రగతి కేవలం కూటమి ప్రభుత్వ హయాంలోనే సాధ్యమవుతుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఆయన ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి గ్రామంలోని రెండు ఎంపీటీసీ ల అభ్యర్థులతో పాటు, జెడ్పిటీసీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని ఆరోపించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత సర్పంచులకు, స్థానిక సంస్థలకు పూర్తి అధికారలు, నిధులు కేటాయించి పల్లెలను అభివృద్ధి పరిచమన్నారు.. గ్రామాల్లో అభివృద్ధి నిరంతరాయంగా సాగాలంటే ఎంపీటీసీ, జెడ్పిటీసీ మరియు సర్పంచ్ ఎన్నికల్లో కూటమి కి పరం కట్టాలని ఎంపీ కోరారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వెంటాపురంలో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం హోరు.. అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శిల్పా చక్రపాణి రెడ్డి పిలుపు



నంది పత్రిక ఆత్మకూరు ఈరోజు ఆత్మకూరు మండలం వెంటాపురం గ్రామంలో నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ సీపీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డిమాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై ఆర్థిక భారంపడిందనిపేర్కొన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ప్రజలు గమనించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలను నమ్మకుండా, ప్రజా సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శిల్పా చక్రపాణి రెడ్డి వెంటాపురంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ నాయకులు,మహిళ నాయకురాళ్లు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

కల్లూరు అర్బన్‌లోని 22 వార్డుల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కాటసాని రామభూపాల్ రెడ్డి

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 22 వార్డులలో ఏర్పాటు చేసిన వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా అడుగడుగునా పోలీసుల ఆంక్షలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసుల వ్యవహరిస్తున్న తీరుపై కాటసాని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, పోలీసుల చర్యలు నిష్పక్షపాతంగా ఉండాలని డిమాండ్ చేశారు.



వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించిన డీసీసీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆదివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది బోయ క్రాంతి నాయుడు నగరంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో మాట్లాడి, పోలింగ్ సమయంలో ఎదురయ్యే సమస్యలు, ఇబ్బందులపై తగిన సూచనలు చేశారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, అవసరమైతే తనకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అభ్యర్థులకు భరోసా ఇచ్చారు. పార్టీ అభ్యర్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.





గడప గడపకు వైఎస్ఆర్సిపి...!



జూపాడుబంగ్లా నవంబర్ 1 (నంది పత్రిక) మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో ఆదివారం ఎంపీటీసీ అభ్యర్థి మల్లేశ్వర గౌడ్ తో కలిసి వైఎస్ఆర్సిపి నాయకులుఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ఎల్లారెడ్డి, మహిళ నాయకురాలు మహేశ్వరి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అందించిన సంక్షేమ పథకాలు గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యముగా గత ప్రభుత్వం పని చేసిందని వివరించారు. ఈనెల 5వ తేదీన జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి జెడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు నగరంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాల సరళని పరిశీలించిన జిల్లా ఎస్పీ.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలు.

అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, ప్రత్యేక బలగాలు, ఈ=ు బృందాలతో నిరంతర నిఘా.

ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాలుగు అర్బన్ లోకల్ బాడీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం తెలిపారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరుతో పాటు కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూల్ వన్ టౌన్ లోని అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.జిల్లాలోని నాలుగు అర్బన్ లోకల్ బాడీలలో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.కర్నూలు కార్పొరేషన్ పరిధిలో గుర్తించిన సుమారు 25 అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలతో పాటు సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఘర్షణలు తలెత్తితే వెంటనే అదుపు చేసేందుకు స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్, క్విక్ రియాక్షన్ టీమ్స్ నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లకు పాల్పడినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేసిన వెంటనే పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉండకుండా ఇళ్లకు చేరుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు పోలీసులకు, ఎన్నికల సిబ్బందికి సహకరించాలని రాజకీయ పార్టీలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కర్నూలు ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర, సీఐలు మధుసూదన్ రావు, విక్రమ సింహ, చంద్రబాబు నాయుడు, మారుతి శంకర్, యుగంధర్,మస్తాన్ వలి ఉన్నారు.

కర్నూలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్

ఎమ్మిగనూరులో పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు సిటీ నందిపత్రిక



కర్నూలు జిల్లాలోని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలతో పాటు గూడూరు నగర పంచాయతీ పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరులోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్ష పాతంగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరులో మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభమైందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు.ఓటర్లందరూ సాయంత్రం 5 గంటలలోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.ఓటు వేసిన వెంటనే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద గుమిగూడకుండా వెళ్లాలని, ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బందికి సహకరించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఎన్నికలు ముగిసే వరకు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మధుసూధన్ రావు, యుగంధర్, కంబగిరి రాముడు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ

ప్రముఖ వ్యాపారవేత్త రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీఎంసీ వేణుగోపాల్



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 1 నవంబర్ పత్రిక శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్ర అవతరణజరిగిందని ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీఎంసీ వేణుగోపాల్ పేర్కొన్నారు రోటరీ క్లబ్ సాధారణ సమావేశం ఆదివారం నాడు రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగింది ఈ సందర్భంగా నవంబర్ 1 ఆంధ్ర రాష్ట్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునే దినంగా అందుకు నాడు త్యాగధనుల ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష సంకల్పమే ఆంధ్ర రాష్ట్రం వచ్చిందని ఆయన తెలిపారు.శ్రీ పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సగర్వంగా స్మరించుకోవాలని వారి అడుగుజాడల్లో మనమందరము నడవాలని ఆయన అన్నారు. రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ దేవి శెట్టి హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణానికి నడుము బిగించి తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని చాటి చెప్పి తన ప్రాణాలను సైతం ప్రాణార్పణ చేసి రాష్ట్ర అవతరణకు కృషి చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు స్మరించుకోవడం మన తెలుగు ప్రజలందరికీ బాధ్యత అన్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జరిగే క్రికెట్ టోర్నమెంట్ గురించి క్లుప్తంగా రోటరీ సభ్యులకు తెలియపరిచారు . రోటరీ క్లబ్ పాస్ట్ సెక్రెటరీ రత్నరాజు మాట్లాడుతూ నాటి మహనీయులను ఏ విధంగా స్మరించుకుంటామో అలాగే రోటరీ క్లబ్ లో సభ్యులుగా ఉంటూ మరణించిన వారిని కూడా మనమందరం స్మరించుకోవాలని అందులో భాగంగా రోటరీ క్లబ్ లో గతంలో సభ్యులు ఎవరైనా కీర్తిశేషులు ఉంటే వారి ఫోటోలను మన రోటరీ గుర్తుగా మన రోటరీ భవన్లో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు . రోటరీ క్లబ్ అధ్యక్షులు పిచ్చల మల్లేశ్వర్ మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. అలాగే గతంలో రోటి క్లబ్ కు సేవలు చేసి వారందరినీ స్మరించుకునే విధంగా వారికి సంబంధించిన ఫోటోలు ఉంటే రోటరీ క్లబ్ సభ్యులందరూ ఫోటోలను సేకరించి అందజేయాలని తెలిపారు. అంతకుముందు రోటరీ క్లబ్ సమావేశంలో శ్రీ పొట్టి శ్రీరాములను ఆయన చేసిన సేవలు రాష్ట్రానికి ప్రాణాలర్పించిన మహనీయుని స్మరించుకుంటూ రోటరీ క్లబ్ సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సమావేశంలో రోటరీ క్లబ్ సెక్రటరీ గాండ్ల చంద్రసేన పాస్ట్ ప్రెసిడెంట్ విద్యాసంస్థల అధినేత పాపి రెడ్డి విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మా టీవీ ప్రసాద్ ఫాస్ట్ సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్ బండారు దస్తగిరి రేపాకుల శ్రీనివాసులు ఎమ్మెస్ నారాయణరెడ్డి శివచంద్రారెడ్డి ఎస్ శేఖర్ రెడ్డి నిచ్చిన మెట్ల రామయ్య సుబ్బరామయ్య వై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్

ఆదోనిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు సిటీ నందిపత్రిక



కర్నూలు జిల్లాలోని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలతో పాటు గూడూరు నగర పంచాయతీ పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆదోనిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను కర్నూలు ఎస్పీ పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆదోనిలో మీడియాతో మాట్లాడారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా గుమిగూడరాదని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.సమాచార, పౌర సంబంధాల శాఖ నుంచి గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులకు మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతి ఉంటుందని, అనధికారికంగా పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించి వీడియోలు తీస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికలు ముగిసే వరకు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఏఎస్పీ జయ శర్మతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని, కర్నూలు జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించిన గుడిసె ఆది కృష్ణమ్మ

అభ్యర్థులతో మాట్లాడి పోలింగ్ సరళి, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా

కర్నూలు సిటీ నందిపత్రిక



ఆదోని పట్టణంతో పాటు కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి ఎన్నికల నిర్వహణ తీరును, ఓటింగ్ సరళిని పరిశీలించినట్లు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో మాట్లాడి, పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులు, ఓటింగ్ జరుగుతున్న విధానం, ఓటర్ల స్పందన గురించి వివరాలు తెలుసుకున్నానని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అభ్యర్థులతో సమన్వయం చేసుకుంటున్నట్లు గుడిసె ఆది కృష్ణమ్మ వెల్లడించారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నాగరాజ్ యాదవ్, సత్రం రామకృష్ణ, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు

టిబిపి కార్యాలయ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు నవంబర్ 1(నంది పత్రిక) ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి తన సతీమణి శ్రీమతి నిత్య రెడ్డి గారితో కలిసి టిబిపి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.బిఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఎమ్మిగనూరు మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత

ఎమ్మిగనూరు నవంబర్ 1 (నంది పత్రిక) ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేళ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. 26వ వార్డులో దైవందీన్నే గ్రామం నుంచి నుంచి కొంత మంది దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని వైసీపీ అభ్యర్థి గొడవకు దిగారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి రావడంతో సమస్య మరింత ఉద్రిక్తం చోటుచేసుకుంది వెంటనే పోలీసులు రంగంలోకి దిగి అరెస్ట్ చేసి ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



బ్యాలెట్ ఓటింగ్‌తో కాంగ్రెస్ గెలుపు ఖాయం

పోలింగ్ సరళిపై సంతృప్తి వ్యక్తం చేసిన కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి డాక్టర్ కళామల్ల తామరవేణి

68 వార్డుల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకానికి నిదర్శనం కాంగ్రెస్ నాయకులు

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని 68 వార్డుల్లో జరిగిన పోలింగ్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి డాక్టర్ కళామల్ల తామరవేణి, ఏఐసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి జె. లక్ష్మీ నరసింహ యాదవ్ పరిశీలించారు. ఉదయం 8 గంటల నుంచి నగరంలోని పలు వార్డుల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించారు.నగరంలోని 3, 4, 6, 9, 10, 13, 15, 24, 25, 26, 27, 29, 34, 35, 36, 47, 59 వార్డుల్లోని పోలింగ్ బూత్‌లను వారు సందర్శించారు. అంతకుముందు 27వ వార్డు గణేష్ నగర్‌లో ఏఐసీసీ సభ్యులు జె. నరసింహ యాదవ్, 32వ వార్డులోని సిల్వర్ జూబ్లీ కళాశాల సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి డాక్టర్ కళామల్ల తామరవేణి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఏ సి సి సభ్యులు జే. నరసింహ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఓటింగ్ సరళి, ప్రజల స్పందనను బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానం, ఆదరణ కొనసాగుతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న ఇండియా కూటమి డిమాండ్‌కు ప్రజల మద్దతు ఉందన్నారు. ఈవీఎంల ద్వారా ఓట్ల చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలు సమంజసమైనవని పలువురు ఓటర్లు తమతో ప్రస్తావించారని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా బ్యాలెట్ ఓటింగ్ కోసం జరుగుతున్న ఉద్యమానికి కర్నూలు నగరంలో నిర్వహించిన బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ఒక బలమైన నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, నవీద్, పోటీ చేసిన అభ్యర్థులు సరస్వతి, దివి చంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో బ్రిక్స్ సూస్తయినబుల్ లైఫ్ స్టైల్ వీక్ కార్యక్రమం

కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ వీక్ (బ్రిక్స్ శాస్తనబుల్ లిఫెస్టైల్ వీక్) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు అనగా నవంబర్ 1వ తేదీన ఆరోగ్యకరమైన జీవనశైలి అవలంబించాలనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్య పరిరక్షణ, నిత్యం వ్యాయామం చేయడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఈ ర్యాలీ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, స్థిరమైన అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సందేశాన్ని ఇచ్చారు.01-11-2026 నుండి 07-11-2026 వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా నీటి సంరక్షణ, విద్యుత్ ఆదా, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ఆహార వృథాను నివారించడం, ఈ-వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల పునర్వినియోగం వంటి అంశాలపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా ఎం వి కిరణ్ కుమార్ , నర్సింగ్ సూపరింటెండెంట్ యస్పీ సావిత్రి భాయ్ , స్టాఫ్ నర్సులు, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



తుఫాన్ నష్టాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తాం.









కేంద్ర బృందం సభ్యులు కొల్లు రేఖా రాణి, జలవనరుల మంత్రిత్వ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్. పశ్చిమగోదావరి జిల్లాలో విస్తృతంగా పర్యటించిన అంతర్‌మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం. క్షేత్రస్థాయిలో పంటలు, మత్స్యకార బోట్లు, ఆక్వా, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పరిశీలన. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కేంద్ర బృందం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి రైతులతో ముఖాముఖి

భీమవరం బ్యూరో చీఫ్, నవంబర్1 నంది పత్రిక తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ, ఆక్వా, విద్యుత్, ఉద్యాన పంటలు ను ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర బృందం, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి, రైతలతో మాట్లాడారు.పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేయడంతో పాటు, ఉపగ్రహ చిత్రాలు, రిమోట్ సెన్సింగ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు బృందం తెలిపింది.ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లాలో హైదరాబాద్‌కు చెందిన రెఖారాణి కొల్లు, జలవనరుల మంత్రిత్వ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, సిడబ్ల్యుసి తో కలిసి నలుగురు సభ్యులతో అంతర్ మంత్రిత్వ శాఖల సమన్వయ కేంద్ర బృందం ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించింది.

కేంద్ర జల సంఘం (సి డబ్ల్యూసి) సూపరింటెండింగ్ ఇంజనీర్, కృష్ణా & కోఆర్డ్ సర్కిల్, కేజీబీవో హైదరాబాద్‌కు చెందిన రెఖారాణి కొల్లు, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.వి.ఎస్.పి శర్మ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అలోక్ జవహర్, కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఎస్.కె రాకేష్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వీరితోపాటు ఏపీ సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కేంద్ర బృందం వెంట వున్నారు.క్షేత్ర స్థాయి పర్యటన లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వ్యవసాయ, ఉద్యాన పంటలైన కొబ్బరి, అరటి తోటలకు సంభవించిన నష్టాలు, ఆక్వా, తీర ప్రాంత గ్రామాలు, నివాస గృహాలు, మత్స్యకార బోట్లు, విద్యుత్ స్తంభాలు, వైర్ల ధ్వంసం వంటి వివరాలను కేంద్ర ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు.

క్షేత్రస్థాయి తనిఖీలు ఆచంట నియోజకవర్గం, పెనుగొండ మండలం, వడలి గ్రామంలో ఈదురు గాలులు, భారీ వర్షాలకు నేలకొరిగిన వరిచేలను, ధ్వంసమైన అరటి పంటలను కేంద్ర బృందం ప్రత్యక్షంగా పరిశీలించింది.

కేంద్ర బృందం ప్రతినిధులు నేరుగా రైతులతో సంభాషించి కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టటం జరిగిందని, కేంద్రానికి వాస్తవాలను నివేదిస్తామన్నారు.

పాలకొల్లు నియోజకవర్గం లో పాలకొల్లు పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో తుఫాను ఈదురు గాలులకు విరిగిన చెట్లు, విద్యుత్ స్తంబాలు, తెగిపడిన వైర్లు పరిశీలించారు. తుఫాను ప్రభావం పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. విద్యుత్ పునరుద్ధరణకరణకు 2000 మంది సిబ్బంది ఆర్మీ సెలవు నిర్మిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి అదనపు సిబ్బంది రప్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించారు.యలమంచిలో విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ సామాగ్రి, సిబ్బంది నిర్వహిస్తున్న విద్యుత్ పునరుద్దారీకరణ పనులను కేంద్ర బృందం పరిశీలించింది. ఎలమంచిలి మండలం, ఆర్య పేట లో తుఫాన్ తాకిడికి విరిగిపడిన రావి చెట్టు మహా వృక్షాన్ని, ధ్వంసమైన భవనాన్ని తనిఖీ చేసి బాధితులు దొంగ శ్రీనివాస్, పిల్లి వెంకటేశ్వరరావు, పద్మ లను కేంద్ర బృందం పరామర్శించింది. పాలకొల్లు – నరసాపురం మార్గంలో రహదారి వెంట తుఫాను తాకిడికి పడివున్న వృక్షాలను స్వయంగా పరిశీలించారు.పాలకొల్లు మండలం, దిగమర్రు గ్రామం, చెంచినాడ రోడ్డు లో దెబ్బతిన్న రొయ్యల చెరువులను, ఏరియేటర్లు, ఫీడ్ షెడ్డు లను పరిశీలించి ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారునరసాపురం నియోజకవర్గం లో



నరసాపురం సెంటర్ లో ధ్వంసమైన విద్యుత్ టవర్ ను పరిశీలించారు.

నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పై విరిగిపడిన వృక్షాన్ని, జరిగిన నష్టాన్ని పరిశీలించారు. నరసాపురం మండలం, బియ్యపుతిప్ప లో తుఫాను వలన ధ్వంసమైన మత్స్య కారుల బోట్ల ను పరిశీలించి, మత్స్యకారులతో మాట్లాడారు.నరసాపురం మండలం, రామన్నపాలెం లో నీటమునిగిన పంట పొలాలు, కొబ్బరి చెట్లు పరిశీలించి రైతులను పంట నష్టం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొగల్తూరు మండలం, కేపీ పాలెం నార్త్, మెట్రేవ్ గ్రామంలో తుఫాను బాధితుకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కేంద్ర బృందం సందర్శించి, బాధితులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

రైతులు, బాధితులతో ముఖాముఖి

క్షేత్ర పర్యటనలో భాగంగా బృందం సభ్యులు నేరుగా రైతుల వద్దకు వెళ్ళి పంట నష్టాల తీవ్రతను, ఆక్వా రైతులు ను కలిసి వారికి జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం, పునరావాస చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసిన బాధితుల వివరాలను కలెక్టర్ బృందానికి వివరించారు.

కేంద్ర బృందం స్పందన పశ్చిమగోదావరి జిల్లాలో వరి పంటలు, ఉద్యాన పంటలు, ఆక్వా రంగానికి జరిగిన నష్టం తమను తీవ్రంగా చలింపజేసిందని కేంద్ర బృందం పేర్కొంది. తుఫాన్ వల్ల జరిగిన వాస్తవ నష్టాన్ని గుర్తిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి సమగ్ర నివేదికను అందజేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీ సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ,, నరసాపురం ఆర్డీవో కే దాసరాజు, పెనుగొండ ఎమ్మార్వో అనిత కుమారి, ఎండిఓ టీఎస్ మూర్తి, పాలకొల్లు ఎమ్మార్వో, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కర్నూల్ మేయర్ అభ్యర్థి గొర్ల నర్మదా ఎన్నికల కమిషన్ పై ఫిర్యాదు

బీసీవై పార్టీ మేయర్ అభ్యర్థిగా బి ఫాం ఇచ్చినా స్వతంత్ర అభ్యర్థిగా నమోదు చేయడంపై ఆగ్రహం

బీసీవై పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యులు కంది వరుణ్ కుమార్ యాదవ్



కర్నూలు సిటీ నంది పత్రిక నవంబర్ 1వ తేదీన జరిగిన కర్నూల్ కార్పొరేషన్ ఎన్నికలపై బీసీవై పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కర్నూల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా బిసివై పార్టీ గోర్ల నర్మదను నామినేషన్ వేయించింది నామినేషన్ సమయంలో ఎలక్షన్ అధికారులకు బి ఫారం అందజేశారు. నవంబర్ ఒకటవ తేదీన ఓటింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద బ్యాలెట్ నమూనా పత్రంలో స్వతంత్ర అభ్యర్థిగాను మరికొన్ని కేంద్రాల వద్ద పేరుకు ఎదురుగా పార్టీ పేరు లేకుండా డాష్ పెడుతూ ఉండడాన్ని బీసీవై పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బీసీవై పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యులు కంది వరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన అన్ని పార్టీలకు ఆయా పార్టీల అభ్యర్థుల పేర్లకు ఎదురుగా పార్టీ పేరు నమోదు చేసి ఎన్నికల గుర్తును కేటాయించింది అలాగే బ్యాలెట్ నమూనాలో కూడా పార్టీ పేర్లను నమోదు చేసి వారికి కేటాయించబడిన కామన్ గుర్తును చూపెడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద వాల్ పోస్టర్లను అతికించడం జరుగుతుంది. కానీ బీసీవై పార్టీ మేయర్ అభ్యర్థి గొర్ల నర్మదకు స్వతంత్ర అభ్యర్థిగాను కొని కేంద్రాల వద్ద ఖాళీ బాక్స్ పెడుతూ బ్యాలెట్ నమూనాలను అతికించారు దీనివల్ల పార్టీ చాలా కోల్పోవాల్సి వచ్చిందని ఓటర్లు తమ పార్టీ పేరు లేదని ప్రతి కేంద్రం నుంచి ఫోన్ చేసి ఓటర్లు చెప్పినట్లు వరుణ్ కుమార్ యాదవ్ వివరించారు. దీనివల్ల పార్టీ చాలా నష్టపోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు మేయర్ అభ్యర్థి గొర్ల నర్మదా మాట్లాడుతూ మేయర్ ఎన్నిక బ్యాలెట్ నమూనాలో జరిగిన అన్యాయం పై ఎలక్షన్స్ ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు మేయర్ ఎన్నికను వెంటనే రద్దుచేసి బీసీవై పార్టీని గుర్తించి బ్యాలెట్ నమూనాను ముద్రించి మళ్ళీ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి సి వెంకటరమణ మేయర్ అభ్యర్థి భర్త ఎం వినయ్, బీసీవై పార్టీ యువ నాయకులు ఎం యశ్వంత్ కుమార్ పాల్గొన్నారు.

నరసాపురం పురపాలక సంఘం పరిధిలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





నరసాపురం బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రికనరసాపురం పురపాలక సంఘం పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆదివారం నిర్వహిస్తున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాల, పురపాలక సంఘశీ ప్రాథమిక పాఠశాల తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును ఆమె పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.





రాప్తాడు బాధిత బాలికకు మెరుగైన వైద్యం

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం స్వయంగా పరామర్శించారు



బెంగళూరు బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రిక అనంతపురం జిల్లా రాప్తాడు ఉన్నత పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం కర్ణాటకలోని బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పదో తరగతి విద్యార్థినిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం స్వయంగా పరామర్శించారు.చిన్నారికి అందుతున్న చికిత్స వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాలికకు అవసరమైన అన్ని రకాల అత్యాధునిక శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామని, ప్రస్తుతం చిన్నారిని పీడియాట్రిక్ ఐసీయూ(పి ఐ సి యు)లో ఉంచి పర్యవేక్షిస్తున్నామని వైద్యులు వెల్లడించారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక మందులు, వైద్య పరికరాలను సమకూర్చే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, చిన్నారి పూర్తిస్థాయిలో కోలుకునేంత వరకు అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్య బృందాన్ని మంత్రి కోరారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడిన మంత్రి లోకేశ్, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. విద్యార్థినిపై ఘాతుక















పులివెందుల పులినని చెప్పుకునే జగన్.. ఓటు వేయకుండా పారిపోయారు

- ఓటమి భయంతోనే వైసీపీ అరాచక రాజకీయాలు.. ప్రజల స్వేచ్ఛను అడ్డుకునే ప్రయత్నాలు

- ఇన్నాళ్లూ భయంతో పాలించిన పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటేస్తుంటే జగన్‌కు వణుకు మొదలైంది

- రాళ్ల దాడులు, విధ్వంసంతో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోలేరు.. జగన్ రాజకీయ నాటకాలకు కాలం చెల్లింది

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి బ్యూరో చీఫ్, నవంబర్ 01: నంది పత్రిక

పులివెందుల పులినని గొప్పలు చెప్పుకునే గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఓటు వేయకుండా వెనుదిరగడం ఆయన రాజకీయ పిరికితనానికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన మంత్రి.. ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి కనీసం తన ఓటు హక్కును వినియోగించుకోకుండా రాజకీయ నాటకాలకు తెరలేపడం సిగ్గుచేటన్నారు. ఇన్నాళ్లూ పులివెందులలో భయానక రాజకీయాలతో ఆధిపత్యం కొనసాగించిన వైసీపీకి ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలను ఎదుర్కోవడం చేతకావడం లేదని మంత్రి విమర్శించారు. మహిళలు, వృద్ధులు, సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ముందుకు వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజల మద్దతును పొందలేకపోతే హింసాత్మక వాతావరణం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పోలింగ్ సందర్భంగా వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, ఫర్నిచర్ చోటుచేసుకోవడం, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించే మీడియా ప్రతినిధులపైనా దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పేర్కొన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్నవారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వైసీపీ కార్యకర్తలు ఓటర్లను అడ్డుకుంటున్నారనే ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరగాలన్నారు. హింసకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. పులివెందుల అంటే జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరి బానిసలూ కాదని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయని, ఓటమి భయం పట్టుకున్నప్పుడల్లా విధ్వంసం సృష్టించి



ఇతరులపై నిందలు మోపడం వైసీపీ రాజకీయ అలవాటుగా మారిందని విమర్శించారు. ఒకవైపు పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తతలు నెలకొంటుంటే మరోవైపు జగన్ రాజకీయ విన్యాసాలు ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజల ముందుకు వెళ్లి వారి తీర్పును స్వీకరించే ధైర్యం జగన్‌కు లేదని, ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి ఓటు వేయకుండా వెనక్కి వెళ్లి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే తప్ప జగన్ కాదని గుర్తుంచుకోవాలి అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ప్రశాంతంగా ముగిసిన నరసాపురం పురపాలక సంఘం, ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలు

నరసాపురం మున్సిపాలిటీ 70.97 శాతం ,ఆకివీడు నగర పంచాయతీ 74.47 శాతంపోలింగ్

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రికజిల్లాలో నరసాపురం పురపాలక సంఘం, ఆకివీడు నగర పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిశాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నరసాపురం పురపాలక సంఘం, ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమస్వయంతో విధులు నిర్వహించారని తెలిపారు.నరసాపురం పురపాలక సంఘం పరిధిలో 36 వార్డులకు గాను పురుష ఓటర్లు 22,389 మహిళా ఓటర్లు 24,606, మొత్తం ఓటర్లు 46,996 కాగా మొత్తం పోలైన ఓట్లు 33,543, ఇతరులు 0 పోలింగ్ శాతం70.97 , తమ ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుషులు 16,005, మహిళలు 17,538 ఉన్నారు.ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో 28 వార్డులకు గాను 25, 435 ఓట్లు ఉండగా పురుషులు 12,617 మంది కాగా మహిళలు 13,817 ఇతరులు 1 ఉండగా 19,686 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 10,237, పురుషులు 9,449 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం పోలింగ్ శాతం 74.47 శాతంగా నమోదైనట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నవంబరు 3వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. నరసాపురం పురపాలక సంఘానికి సంబంధించి నరసాపురం వై.ఎన్ కళాశాలలో, ఆకివీడు నగర పంచాయతీకి సంబంధించి ఆకివీడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నాయకత్వంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన

సహాయక, పునరుద్ధరణ చర్యలపై కేంద్ర బృందం ప్రశంసలు...





అర్నబ్ తుఫాను నష్టాల అంచనాకు పశ్చిమగోదావరి జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 1 నంది పత్రిక

తుఫాను నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం

అర్నబ్ తుఫాను ప్రభావంతో పశ్చిమగోదావరి జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్యశాఖ, రహదారులు, భవనాలు, నీటిపారుదల, విద్యుత్, గృహ నిర్మాణం తదితర రంగాల్లో జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేయడానికి కేంద్ర బృందం ఆదివారం జిల్లాలో పర్యటించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అలోక్ జవహర్, నాయకత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం జిల్లాలో పర్యటించి వివిధ రంగాలకు జరిగిన నష్టాలను పరిశీలించింది.ఆదివారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్నబ్ తుఫాను ఫోటో ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి పరిశీలించారు. తుఫాను ప్రభావం, జిల్లాలో జరిగిన నష్టం, సహాయక చర్యలు, పునరుద్ధరణ కార్యక్రమాలకు సంబంధించిన ఛాయాచిత్రాలను చూపించి జిల్లా కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం వశిష్ట సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తుఫాను కారణంగా జిల్లాలో వివిధ రంగాలకు జరిగిన నష్టం, బాధిత కుటుంబాల వివరాలు, జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరుద్ధరణ పనుల పురోగతిని కేంద్ర బృందానికి వివరించారు. జిల్లాలో మొత్తం సుమారు 4,603 గృహాలు దెబ్బతిన్నాయని, 57,999 కుటుంబాలు ప్రభావితమయ్యాయని వివరించారు. వీరిలో 16,187 మత్స్యకార కుటుంబాలు, 5,574 చేనేత కుటుంబాలు, ఇతర వర్గాలకు చెందిన 36,238 కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు.తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా 13,885 చెట్లు నేలకొరిగాయని, 4,244 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని వివరించారు. పశువుల కొట్టాలకు సంబంధించి 24 పూర్తిగా, 318 పాక్షికంగా దెబ్బతిన్నాయని, తుఫాను కారణంగా ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.అర్నబ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మొత్తం 1,99,554 ఎకరాలు (80,756.64 హెక్టార్లు) వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక నివేదికలో వెల్లడైందని వివరించారు.ఉద్యానవన శాఖకు సంబంధించి అరటి పంట 1,194.32 ఎకరాలు (483.53 హెక్టార్లు), కొబ్బరి పంట 1,019.62 ఎకరాలు (196.57 హెక్టార్లు), కూరగాయల పంటలు 668.33 ఎకరాలు (108.68 హెక్టార్లు), ఇతర పండ్ల తోటలు 948.55 ఎకరాలు (276.47 హెక్టార్లు) మేరకు దెబ్బతిన్నట్లు నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు.మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన పడవలు, వలలు, ఆక్వా సాగు చెరువులు తుఫాను ప్రభావంతో దెబ్బతిన్నాయని, మొత్తం 460 పడవలు, 150 వలలు దెబ్బతిన్నాయని, 1,910.12 హెక్టార్లు లేదా 4,720 ఎకరాల్లో ఆక్వా సాగు చెరువులకు నష్టం వాటిల్లినట్లు వివరించారు.తుఫాను కారణంగా 51 గేదెలు, 10 ఆవులు, 356 గొర్రెలు, మేకలు మృతి చెందాయని, 8,470 కోళ్లు మృతి చెందినట్లు నివేదికలో నమోదైందని తెలిపారు. జిల్లాలో 15 చేనేత యూనిట్లు దెబ్బతిన్నట్లు వివరించారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించి 34 పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య ఆసుపత్రులు కలిపి మొత్తం 20 ఆసుపత్రుల భవనాలు దెబ్బతిన్నాయని తెలిపారు. వీటిలో 6 పూర్తిగా, 14 పాక్షికంగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 6 ప్రభుత్వ కార్యాలయ భవనాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు.రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని మొత్తం 86 రహదారులు దెబ్బతిన్నాయని, వీటిలో 18 రాష్ట్ర రహదారులు, 68 జిల్లా రహదారులు ఉన్నాయని, ఈ రహదారులపై 552.349 కిలోమీటర్ల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 74 రహదారులు మొత్తం 54.6 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయని వివరించారు.తుఫాను ప్రభావంతో జిల్లాలో విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని, దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలిపారు. మొత్తం 409 గ్రామాల్లో ఇప్పటివరకు 209 గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు, విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం 125 బృందాలను ఏర్పాటు చేసి 1,556 మంది సిబ్బందిని నియమించినట్లు వివరించారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు, జిల్లాలో 20 గ్రామీణ సమగ్ర రక్షిత మంచినీటి పథకాలకు జనరేటర్ల ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గత మూడు రోజులుగా 392 ఆవాసాల్లో ఈ పథకాల ద్వారా నీటి సరఫరా అందిస్తున్నట్లు, 882 నీటి ట్యాంకర్లు, భూస్థాయి నీటి నిల్వ కేంద్రాల ద్వారా జిల్లాలోని మొత్తం 409 గ్రామ పంచాయతీలకు తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు.అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక, పునరుద్ధరణ చర్యలను అభినందించారు.

అర్నబ్ తుఫానును జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొని, ముందస్తు చర్యలతో పాటు విపత్తు సమయంలో, అనంతరం చేపట్టిన సహాయక, పునరుద్ధరణ కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో చక్కగా నిర్వహించారని ప్రశంసించారు. జిల్లాలో జరిగిన నష్టాలను పరిశీలించామని, నష్టం తీవ్రతను అంచనా వేసి సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. కేంద్ర బృందంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అలోక్ జవహర్, కేంద్ర జల సంఘం, హైదరాబాద్‌కు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్ కొల్లు రేఖా రాణి, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాస్త్రవేత్త డా. ఎస్.వి.ఎస్.పి. శర్మ, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాకేష్ కుమార్ సింగ్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, డిఆర్ఓ పి. గ్లోరియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తొలితెలుగుథీసిస్ఎక్కడ?

తెలుగులో తొలి సిద్ధాంత గ్రంథం ఏది, ఎవరిది? అంటే విశ్వవిద్యాలయాల్లోని ఆచార్యులు కొంతమందైనా సమాధానం చెప్తారు గానీ, అదెక్కడుంది, దాన్నెవరు చూశారు? అంటే మాత్రం సమాధానం దొరకదు. ఆ సిద్ధాంత గ్రంథం పేరు 'పదనకొండవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష'. పరిశోధకుడు చిలుకూరి నారాయణరావు (10.09.189022.06.1951). ఆయన 1914 ఏప్రిల్‌లో ఎమ్మే పూర్తి చేశాడు. ఆ తర్వాతి భాషా పరిశ్రమ ఫలితమే ఈ సిద్ధాంత(గ్రంథం. 1979లో 'భారతి' పత్రికలో తెలుగులో తొలి సిద్ధాంత(గ్రంథం చిలుకూరి నారాయణరావుదే అని వరుసగా మూడు వివరణలొచ్చాయ్. ఆ వివరణలకీ, తొలి సిద్ధాంత(గ్రంథం వివాదాస్పదం అవ్వడానికీ రెండు కారణాలున్నాయ్. తెలుగు అకాడమీ ప్రచురించిన 'తెలుగు పరిశోధన సంహిత' (1975) అనే పుస్తకంలో చిలుకూరి నారాయణరావు సిద్ధాంత(గ్రంథ వివరాలు లేకపోవడం తక్షణకారణం. కె.వి.ఆర్. నరసింహం తాను 1945లో రాసిన సిద్ధాంత(గ్రంథాన్ని 1965లో పుస్తకంగా ముద్రిస్తూ రాసుకున్న పీఠికలో "తెలుగులో మొట్టమొదటి పిహెచ్.డి. పట్టము పొందఁజేసిన..." అని పేర్కొనడం రెండోది. చాలామంది చిలుకూరి నారాయణరావుదే తొలి సిద్ధాంత(గ్రంథమని 1975 నాటికే చాలాచోట్ల ప్రస్తావించినా, తెలుగు అకాడమీ ప్రచురణలో ఆ వివరాలు తప్పించడం పెద్ద తప్పు. పర్యవేక్షకుడు లేకుండా సమర్పించిన సిద్ధాంత(గ్రంథమిది. దీనికి పరీక్షకులు ఎవరో ఎక్కడా నమోదైనట్టు లేదు. ఇన్ని వివాదాలకు కారణం నారాయణరావు 1928 నాటి పిహెచ్.డి. పుస్తకంలోగానీ, 'ఆంధ్రభాషాచరిత్రము' రెండు సంపుటాల్లోగానీ, ఇతర రచనల్లోగానీ తన సిద్ధాంత(గ్రంథ వివరాలు తగినన్ని చెప్పకపోవడమే. చిలుకూరి నారాయణరావు తన సిద్ధాంత (గ్రంథాన్ని పుస్తకంగా శ్రీసాధన ముద్రాక్షరశాల (అనంతపురం, 1928)లో హార్డుబౌండుతో ముద్రించాడు. పుస్తక ముఖపత్రంపై ఉన్న అక్షరాలు చదవడానికి వీల్లేనంతగా వెలిసిపోయాయి. లోపటి ముఖచిత్రంపై "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీపిహెచ్.డి. బిరుదమునకుఁగాను చెన్నపుర విశ్వవిద్యాలయమువారికి సమర్పించినది" అని ఉంది. దీన్నే యథాతథంగా విశ్వవిద్యాలయానికి సమర్పించారని అనుకుందామంటే, అప్పటికి మద్రాసు విశ్వవిద్యాలయంలో స్థానిక భాషల్లో సిద్ధాంత గ్రంథాలు సమర్పించే వెసులుబాటు లేదు.నిడదవోలు వెంకటరావు, పోణంగి శ్రీరామ అప్పారావు, తంగిరాల వెంకటసుబ్బారావు, జి.యస్. మోహన్, ఘట్టమరాజు అశ్వత్థనారాయణ లాంటి ఎందరో నారాయణరావుదే తొలి పిహెచ్.డి. అని రాసినా వాళ్ళెవ్వరూ ఆ సిద్ధాంత(గ్రంథం చూడలేదు. ఒక్క ఒ.వి. అన్న పేరుతో రాసినవారు మాత్రమే (భారతి, 1979 ఏప్రిల్) పుస్తకం లోపలి ముఖపత్రంపై ఉన్నది యథాతథంగా ఉదహరించారు. ఆయన కూడా ఆంగ్ల(గ్రంథం చూడలేదు. నారాయణరావు మనుమడైన ఆచార్య జి.యస్. మోహన్ "ఆంగ్లభాషలో సిద్ధాంతవ్యాసం వ్రాసి..." అని అన్నారుగానీ, ఆయనా తనకళ్ళతో ఆంగ్ల సిద్ధాంత(గ్రంథాన్నిగానీ, తెలుగులో వచ్చిన 1928 ముద్రణనుగానీ చూడలేదు. తెలుగుశాఖల్లో తొలి సిద్ధాంత(గ్రంథాలు సమర్పించిన చాలామందికి అదే విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగాలొచ్చాయ్. కానీ, తెలుగు భాషాచరిత్రపై తొలి సిద్ధాంత(గ్రంథం రాసిన నారాయణరావుకి విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగం రాకపోవడం ఆశ్చర్యకరం. తెలుగు ప్రాకృత జన్యమనే నారాయణరావు వాదాన్ని ఉద్యోగ మౌఖికపరీక్షలోని బెంగాలీ అధ్యాపకుడు ఒప్పుకోకపోవడంతో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవికి దూరమయ్యాడు. అయినా నారాయణరావు తన వాదానికే కట్టుబడ్డాడు. తను నమ్మిన సిద్ధాంతం విషయంలో కృషి చేయడం, ఆ మాటకు కట్టుబడడం అకడమిక్ జీవితాల్లో పాటించాల్సిన ఆదర్శం. కట్టమంచి రామలింగారెడ్డి "×అ ంఎష్ట్రశీశ్రీఖతీశ్రీఎ ఎఱర్అఅష్ఱిఅశీఅ ఖఅఽ శీతీఅస్త్రఅఖ్రుశ్రీత్ఎ ష్ట్రవ శీష్ఠిఎబజూఅవం ఖ టఅతీర్ తీఖఅఽ. ఖఅటశీతీబఖ్ఫవశ్రీఎ, టతీశీఎ ఖ ఽశీతీశ్రీఽశ్రీఎ జూశీఅత్ శీట జఅవష, ష్ట్రవ ష్ట్రుం అశీ ఎవవఅర్ష్ట్రవ ంబఽష్ఠిఎవం ష్ట్రవ ఽవంవతీజవఽన్ శీ ఎవ, ఖఅన్ష్ట్రుం అం ఽబహ్ శీర్ష్ట్రవ ఽశీఅఽతీఅశీఅం శీట ంవతీజఅఽష్ఠివ ఖఅఽ తీవష్ఠిశీస్త్రఅత్తీఅశీఅ అఅ శీబతీ ఽశీబత్తీఎ" అని అనడం ఈ విషయాన్నే నిరూపిస్తోంది. అందుకే ఉద్యోగమివ్వలేకపోయినప్పటికీ కట్టమంచి అతని పరిశ్రమని గుర్తించి, తాను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా ఉన్నప్పుడే నారాయణరావు రాసిన 'ఆంధ్రభాషాచరిత్రము' అనే బృహద్గ్రంథాన్ని రెండు సంపుటాలుగా ముద్రించాడు. తెలుగు, ప్రాకృత జనితమనే ప్రతిపాదనని నిరూపించడానికి తర్వాతితరం సాంప్రదాయిక పండితులు తగిన పరిశ్రమ చేయలేదు. విశ్వవిద్యాలయాల్లో ఆచార్య పదవి రాకపోవడంవల్ల నారాయణరావు పరిశోధనల్ని ఆ కోణంలో శిష్యులద్వారా కొనసాగించలేకపోయాడు. దాంతోపాటూ సిద్ధాంత(గ్రంథమూ ఎక్కువ ప్రచారంలోకి రాకుండా పోయింది. నారాయణరావు తన సిద్ధాంత(గ్రంథంలో నన్నయ కాలంనాటి భాషకు సూత్రాలు రాసి, సోదాహరణంగా అన్వయించి చూపాడు. సిద్ధాంత(గ్రంథం సమర్పించడంతో అతని పరిశోధన ఆగిపోలేదు. తెలుగుభాషా చరిత్ర రాయ డానికి ఈ సిద్ధాంత(గ్రంథం పునాది అయ్యింది. తెలుగుభాష మూలాలు, ఇతర ద్రావిడ, ఇండోయూరోపియన్ భాషలతోగల సంబంధాలు; విస్తృత(గ్రంథ పరిశీలనలతో కూడిన సోదాహరణ విశ్లేషణలు, అనుబంధాలతో కలిపి 1780 పుటలతో రెండు సంపుటాలుగా ఆంధ్రవిశ్వకళాపరిషత్తు 1937లో ముద్రించింది. స్థూలంగా చెప్పాలంటే సిద్ధాంత(గ్రంథం నన్నయకాలంనాటి భాషకు, 11వ శతాబ్దంనాటి తెలుగుకు పరిమితం. కానీ 'ఆంధ్రభాషా చరిత్రము' శతాబ్దాల తెలుగుభాషా పరిణామాన్ని వివరిస్తుంది. 1936 నాటికి ద్రావిడభాషలపై చేసిన అధ్యయన ఫలితాలు 'ఆంధ్రభాషాచరిత్రము'లో ప్రతిఫలిస్తాయ్. ఆ మేరకు కొంత అదనపు సమాచారం ఈ పుస్తకాల్లో దొరుకుతుంది. 1928లో ప్రచురించిన సిద్ధాంత(గ్రంథం 'ఆంధ్రభాషాచరిత్రము' పుస్తకంలో పదకొండో ప్రకరణంగా రెండో సంపుటంలో చిన్నచిన్న మార్పులతో పూర్తిగా పునర్ముద్రితమైంది.

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ రద్దు చేయాలి

- తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి.. అడ్వైజరీ కమిటీని ప్రకటించాలి,

- బైలా కమిటీని తిరస్కరిస్తున్నాం.. ఎన్నికల కోసం దశలవారీ ఉద్యమం,

- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఒజెజీ ఎ-143) డిమాండ్

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీని తక్షణమే రద్దు చేసి, కొత్త కమిటీ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఒజెజీ ఎ-143) డిమాండ్ చేసింది. హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన యూనియన్ కీలక సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించింది.

రెండేళ్లుగా ఎన్నికలు లేకపోవడంపై అసంతృప్తి ప్రెస్‌క్లబ్ కమిటీ పదవీకాలం ముగిసి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంపై సమావేశం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన కమిటీని ఎన్నుకునేందుకు తక్షణమే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని, ఎన్నికల నిర్వహణ కోసం అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రెండు జిల్లాల యూనియన్ నాయకులతో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసి సభ్యులను నియమించాలని నిర్ణయించింది. **బైలా కమిటీపై అభ్యంతరం** ప్రెస్‌క్లబ్ ఎన్నికల కోసం పాత బైలాను అనుసరించి ఎన్నికైన ప్రస్తుత కమిటీ, అదే బైలాను విస్మరించడం అనైతికమని సమావేశం అభిప్రాయపడింది. బైలా పేరుతో కాలయాపన చేయడాన్ని సహించబోమని స్పష్టం చేసింది. కొత్తగా ప్రకటించిన బైలా కమిటీని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఆ కమిటీలో ఉన్న యూనియన్ నాయకులు తమ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించారు. **కలెక్టర్లకు వినతిపత్రాలు.. ఉద్యమ కార్యాచరణ** సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లకు ప్రెస్‌క్లబ్ ఎన్నికల నిర్వహణపై వినతిపత్రాలు సమర్పించాలని సమావేశం నిర్ణయించింది. గత ఎన్నికల్లో ప్రెస్‌క్లబ్ కమిటీలో సభ్యులుగా ఎన్నికైన యూనియన్ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించాలని తీర్మానించింది. ఎన్నికల నిర్వహణ కోసం యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు సభ్యులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చింది. **రాష్ట్ర, జిల్లా నాయకుల హాజరు** ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఆర్. లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ, డెస్క్ జర్నలిస్టుల కన్వీనర్ శంకేసి శంకర్‌రావు, రాష్ట్ర నాయకులు చిలుముల సుధాకర్, కక్కెర్ల అనిల్‌కుమార్, పొగాకుల అశోక్, దొంతు నవీన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కాపురి సుధాకర్, కార్యదర్శి హర్షం రాజ్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భూరం ప్రశాంత్, కార్యదర్శి తాళ్లపల్లి వేణుగోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యామ్‌కుమార్, బొడిగె శ్రీను, ఈసీ సభ్యులు కమటం వేణుగోపాల్, శ్రీకాంత్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు అరెల్లి కిరణ్, కార్యదర్శి నాగరాజు, కెమెరామెన్ల అధ్యక్షుడు చందు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com